ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తులు

తేదీ.28.05.25 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని మహిళలందరికీ రాబోయే ఐదేళ్ల కాలంలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చే ప్రణాళికను రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

2. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

3. ఆదివారం జరగనున్న మిస్ వరల్డ్ ఫైనల్స్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు.

4. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**BHATTI - KHAMMAM**

రాష్ట్రంలోని మహిళలందరికీ రాబోవు ఐదేళ్ల కాలంలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చే ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈరోజు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, యడవల్లి గ్రామంలో యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పున:నిర్మాణానికి శంకుస్థాపన చే సిన సందర్భంగా ఆయన

మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు జరుపుతుందని తెలుపుతూ...

**సౌండ్ బైట్ - భట్టి విక్రమార్క**

కాగా, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఆర్థిక భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. సంపద సృష్టించి పేదల అభ్యున్నతికి వ్యయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కూడా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

(PTC)

**NLG – GUTHA S REDDY**

వ్యవసాయ మార్కెట్ ల ద్వారా రైతులకు సేవ చేసే అవకాశం లభిస్తుందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, స్థానిక ఎమ్మెల్యే వీరశంతో కలిసి వ్యవసాయ మార్కెట్ కాంప్లెక్స్ ని సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద ,కమిటీ డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని వివరించారు.

(PTC)

**MISS WORLD FINALS**

హైదరాబాద్ లో జరుగుతున్న మిస్ వరల్డ్- 2025 పోటీలు తుది దశకు చేరుకున్నాయి. ఫైనల్స్ కోసం మిస్ వరల్డ్ నిర్వాహకులు ఇప్పటికే 4 ఖండాల నుంచి 40 దేశాల ప్రతినిధులను ఎంపిక చేశారు. వచ్చే ఆదివారం సాయంత్రం ఫైనల్స్ జరగనున్నట్లు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఈ కార్యక్రమం తిలకించడానికి వస్తున్న దాదాపు 3,500 మంది కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

(PN)

**SIRCILLA**

కిశోర వయస్సు బాలికలు రజస్వల అయ్యే సమయంలో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత చెప్పారు. అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ రజిత మాట్లాడుతూ...

బైట్ - డాక్టర్ రజిత

(PTC)

**బ్రేక్**

**SANGAREDDY**

రీజనల్ రింగ్ రోడ్డు ,నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, నిమ్జ్ ప్రత్యేక అధికారులతో భూసేకరణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... నిమ్జ్ కోసం ఇప్పటివరకు సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాల అధికారులకు సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. రీజినల్ రింగ్ రోడ్ తో రవాణా సులభతరం అవుతూ విద్య, వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు.

(PTC)

**MAHABOOBABAD - PROTEST**

ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో రైతులు రాస్తారొఖో నిర్వహించారు. రోడ్డుపై మొలకెత్తిన ధాన్యం ఆరపోసి నిరసన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా నిలిచిపోయిన ధాన్యం కొనుగోళ్లను తిరిగి వెంటనే చేపట్టాలని కోరుతున్నారు. గతంలో కొనుగోలు చేసిన

ధాన్యాన్ని తరలించక పోవడంతో వర్షాలకు తడిచి వడ్లు మొలకెత్తుతున్నాయని అన్నారు. రైతుల ధర్నాతో దంతాలపల్లి - సూర్యాపేట రహదారిపై భారీగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

(PTC)

**KARIMNGAR**

కరీంనగర్ జిల్లా ముఖ్దూమ్ పూర్ గ్రామంలో ఇటుక బట్టీలలో పని చేస్తున్న మహిళలకు యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రుతుక్రమం సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , పాటించాల్సిన పరిశుభ్రత పై అధికారులు అవగాహన కల్పించారు. యూనిసెఫ్ కరీంనగర్ జిల్లా కో - ఆర్డినేటర్ కిషన్ స్వామి మాట్లాడుతూ...

బైట్ ... కిషన్ స్వామి

(PTC)

**TS RAINS**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు జగిత్యాల , రాజన్న సిరిసిల్ల , జనగామ, సిద్దిపేట జిల్లాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని , రేపు ములుగు , కొత్తగూడెం, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 50 నుండి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 5 నుండి 7 డిగ్రీల మేర పడిపోయే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ సూచించింది.

(PN)

**సావర్కర్ - నల్గొండ**

బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడు వినాయక దామోదర సావర్కర్ నేటి తరానికి ఆర్శనీయులని సామాజిక కార్యకర్త ఉమేష్ త్రివేది అన్నారు. వీర సావర్కర్ జయంతి సందర్భంగా నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఉమేష్ త్రివేది మాట్లాడుతూ... బ్రిటిష్ వలన పాలనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు.

పిటిసి, నల్గొండ

**CM INSTRUCTIONS**

హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని , రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రేటర్ సిటీతో పాటు అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు వర్షాల పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి కోరారు.
(PN)

**SURYAPET**

సూర్యాపేటలో శిశువులను విక్రయిస్తున్న ఆరుగురు మహిళలు , నలుగురు పురుషుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ముఠా వద్ద 16 నెలల మగ శిశువును గుర్తించి , శిశువును చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారు. ముఠా సభ్యులు ఇప్పటికే 22 మంది శిశువులను విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా రాజస్థాన్ , ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్ నుంచి శిశువులను తీసుకువచ్చి , ఒక్కో శిశువును 3 లక్షల నుంచి 7 లక్షల రూపాయలకు అమ్ముతోందని పోలీసులు తెలిపారు.

PTC, SRPT

**HEALTH MINISTER**

కొత్తగూడెం కలెక్టర్ జితేష్ పాటిల్ సతీమణి శ్రద్ధా పాటిల్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మగబిడ్డకు జన్మించినిచ్చన సందర్భంగా వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆ దంపతులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సౌకర్యంలో ప్రసూతి సేవలను పొందడంలో కలెక్టర్ ఆదర్శంగా నిలిచారని మంత్రి ప్రశంసించారు. ఆసుపత్రి సిబ్బంది అంకితభావం, సేవలను ప్రశంసించారు. ప్రజా ప్రతినిధులు , ఉన్నతాధికారుల ఇటువంటి చర్యలు మన ప్రజారోగ్య వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.
(X)

**సబ్ జూనియర్ నేషనల్ రోయింగ్**

26వ సబ్ జూనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లో ప్రారంబిస్తారు. అండర్-13, అండర్-15 బాల , బాలికల విభాగాల్లో జరుగబోయే ఈ పోటీల్లో 23 రాష్ట్రాల నుంచి సుమారు 350 మంది రోయర్లు పాల్గొంటారు.

పిఎన్.